పత్రికాప్రకటన                                                    కాకినాడ, అక్టోబర్ 6, 2017.

**చంద్రన్న భీమా క్లేయిమ్‌లు సత్వర పరిష్కారం.**

**యస్‌హెచ్‌జి బ్యాంకు లింకేజీ లక్ష్యాలు సాధించాలి.**

**డిఆర్‌డిఏ, మెప్మా సమీక్షలో జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా .**

జిల్లాలో చంద్రన్న భీమా క్లైయిమ్‌ల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా ఆదేశించారు. శుక్రవారంనాడు కాకినాడ కలక్టరేట్‌లో డిఆర్‌డిఏ మరియు మెప్మా శాఖల పై జరిగిన సమీక్షా సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చంద్రన్న భీమా పథకం క్రింద పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన క్లైయిమ్‌లు వెంటనే అప్‌లోడ్ చేసి భీమా కంపెనీలకు పంపాలన్నారు. అదే విధంగా మంజూరైన క్లైయిమ్‌కు నగదును ఇయఫ్‌యమ్‌ఎస్ ద్వారా చెల్లింపు జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో 10,057క్లైయిమ్‌లు రాగా వాటిలో 113 కాల్ సెంటర్ స్థాయిలోనే తిరస్కరించారని, అర్హత కలిగిన 9944 క్లైయిమ్‌లలో 9512 క్లైయిమ్‌కలు భీమా కంపెనీలకు అప్‌లోడ్ చేయడం జరిగిందన్నారు. వీటిలో 8388 క్లైయిమ్‌లు పరిష్కరింపబడి, 7723 క్లైయిమ్‌లకు నగదు చెల్లింపులు జరగాయని కలక్టర్ తెలిపారు. మిగిలిన 664 క్లైయిమ్‌లు కూడా తొందరలో పరిష్కరించాలని కలక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులు, పోలీసు శాఖ మరియు సదరమ్ ధృవపత్రాల జారీ కోసం పెండింగ్‌లో ఉన్న క్లైయిమ్‌లు కూడా సత్వరం పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలక్టర్ ఆదేశించారు. డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో ఈ సంవత్సరంలో స్వయం సహాయ సంఘాలకు అందిస్తున్న బ్యాంకు రుణాల పై కలక్టర్ సమీక్షిస్తూ ఈ ఆర్థిక సంవత్సరంలో 52,920 స్వయం సహాయ సంఘాలకు రు. 1233 కోట్ల రుణ లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని, ఇప్పటి వరకు 12,356 సంఘాలకు రు. 427 కోట్ల మేర రుణ సౌకర్యం కల్పించారన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ఇప్పటికే అర్ధ సంవత్సరం పూర్తి అయ్యినందున రుణాల మంజూరును వేగవంతం చేసి నిర్ణీత లక్ష్యాలను సాధించాలని కలక్టర్ సూచించారు. అదే విధంగా స్త్రీ నిధి క్రింద ఈ సంవత్సరం 7084 స్వయం సహాయక సంఘాలకు రు.80.67 కోట్ల ఆర్ధిక సహాయం అందించాలని లక్ష్యంకాగా, 2701 సంఘాలకు రు.31.25కోట్లు అందించడం జరిగిందన్నారు. జిల్లాలో అర్ఐజిపి మండలాలైన కాట్రేనికోన, రౌతులపూడి, కోటనందూరులలో చేపడుతున్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ ప్రగతిని కలక్టర్ ఈ సమావేశంలో సమీక్షించారు. డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో 663 కి.మీ. మేర ఎవెన్యూ ప్లాంటేషన్ క్రింద మొక్కలు నేటే కార్యక్రమాన్ని చేపట్టగా, 604 కి.మీ. మేర 2.43 లక్షల మొక్కలు నాటారన్నారు. పండ్లతోటల పెంపకం క్రింద 5570 ఎకరాలలో 3857 రైతులకు ప్రయోజాలు పొందే పథకాన్ని అమలు చేస్తున్నారని,దీనిలో భాగంగా ఇప్పటి వరకు 4149 ఎకరాలలో పండ్ల తోటలు నాటారని కలక్టర్ తెలిపారు. జిల్లాలో షెడ్యూల్డ్ కులాల కోసం అమలు చేసే ఉన్నతి పథకం ద్వారా 1244 లబ్దిదారులకు 9.67 కోట్ల రూపాయలు ఈ సంవసత్సరం ఆర్థిక సహాయం చేయాలని లక్ష్యంగా నిర్ణయించారని, ఈ పథకం అమలును త్వరితగతిని చేపట్టి యస్‌సి లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చాలన్నారు. స్వయం శక్తి సంఘాల మొబైల్ బుక్ కీపింగ్ నూరు శాతం జరగాలనికలక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న 84,676 యస్‌హెచ్‌జీల గ్రేడింగ్‌లో గ్రేడ్-ఎ, గ్రేడ్-బి, కేటగిరిలో 80,922 ఉన్నాయని, వీటి శాతం 95.96 శాతం ఉందని కలక్టర్ తెలిపారు జిల్లాలోని పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయ సంఘాల అభ్యున్నతికోసం పని చేస్తున్న మెప్మా పై జరిగిన సమీక్షలో పట్టణ ప్రాంతాలలో బ్యాంకు లింకేజి, స్త్రీ నిధి, పట్టణ జీవనోపాధులు ప్రోజెక్ట్ అమలు , చంద్రన్న భీమా క్లైయిమ్‌లు, స్వయం ఉపాధి పనులలో పురోగత అవసరమని, ఈ మేరకు మెప్మా సిబ్బంది సంబంధిత బ్యాంకుల సహకారంతో యూనిట్ల గ్రౌండింగ్ కోసం బాధ్యత తీసుకోవాలని కలక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో డిఆర్‌డిఏ పిడి యస్.మల్లిబాబు , మెప్మా పిడి రత్నాకర్‌బాబు, డిఆర్‌డిఏ ఏపిడి కుమార్, ఏజెన్సీ ఎపిడి నాయడు, డిపియమ్‌లు, ఏరియా కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.